కాఫీ బ్రేక్ స్టోరీ

# రాంగ్ నంబర్

-ఎ.లక్ష్మి గిరిధర్



"ట్రింగ్ ట్రింగ్!"

విసుగ్గా రిసీవర్ తీసింది జయ. అప్పటి కది మూడ వసారి. 'రాంగ్ నంబర్' అని చెప్పి మళ్ళి అలాంటిదే అయుంటుంది..

"హల్లో!" గొంతులో ఎంత అణుచుకున్నా విసుగు ధ్వనించింది.

"యిాజిట్ ఫైవ్ టూ ఫైవ్...ఫైవ్ త్రీ సెవెన్ ఫైవ్?" అవతలి గొంతు ఎవరిదో అమ్మాయిది.

"ఎస్"

"ప్లీజ్...లిజన్! నేను చాలా చిక్కుల్లో వున్నాను.. నాకు మీ సలహాకావాలి"

అమ్మాయి ఎవరో తెలుగులో మాట్లాట్ట లేదు. ఇంగ్లీషు..మధ్య మధ్య హిందీలో మాట్లాడు తున్నది. ఎవరో ఏమిటో ఎంత ఆలోచించినా ఆమె గుర్తుకు రావటం లేదు జయకి

"మే ఐనో యువర్ నేమ్ ప్లీజ్?"

"మైకోయి బీహుం..ముఝే ఆప్‌కీ మదద్ చాహియే.. ఐనీడ్ యువర్ ఎడ్వైజ్..ప్లీజ్ డోంట్ పుట్ యువర్ ఫోన్ డౌన్.. నేను .. చాల్లా టెన్షన్‌లో వున్నాను..."

ఆందోళనతో నిండిన వణుకుతున్న గొంతుతో పలికి ఆమె మాటలు వింటూ వుంటే జయకి ఒక్క క్షణం ఏమనాలో తెలియలేదు. ఎవరీ అమ్మాయి? పేరు చెప్ప ట్లేదు...తన నెంబరెలా తెల్సిందసలు..?

జయ ఆలోచనలు పసిగట్టిన దానిలా పలి కిందా గొంతు మళ్ళీ.

"డైరక్టరీలో చూశాను మీనంబరు..ఎవరైనా అపరిచితవ్యక్తులై నా సరే నాకు తగిన సలహా చెప్పి నన్నీ వలయంలోంచి బైటపడేస్తారేమోనన్న ఆశతో చేశాను. కెన్ ఐ కాల్‌యూ 'ఆంటీ' ప్లీజ్ హెల్ప్‌మీ.. మళ్ళీ వాళ్ళొచ్చేస్తారు ఆంటీ. ప్లీజ్.. "

యిదెక్కడి కొత్తరకం గోల! ఏం చేయాలో అర్థం గాలేదు జయకి.

యింతవరకు రాంగ్ కాల్స్ వచ్చినా 'రాంగ్ నంబర్' అనగానే కొందరు 'సారీ' చెపితే, కొందరు మగధీరులు మాత్రం 'పోనీ మీతోనే మాట్లాడ్తాను డియర్'అని తమ అసలు నైజం చూపించేవారు ఒకటికి రెండుసార్లుగా మళ్ళీ మళ్ళీ చేసి.

"అలాగా! నావయసెంతో తెలుసా తండ్రీ?" ఒక సారి తనూ తిక్కగా వాళ్ళని ఆడించాలని అడిగేది జయ.

"నో ప్రోబ్లమ్ మేడమ్! మీ గొంతు చాలా శ్రావ్యంగా వుంది చాలు"

అంటూ ఏదో పిచ్చిగా వాగేవాళ్ళు, వాళ్ళ చెవులు చిల్లులు పడే లా రిసీవర్ని ఎత్తి పడే సేది... కానీ యీవేళ... యీ వ్యక్తి---

యీ అమ్మాయి...అవును గొంతును బట్టి చూస్తే చిన్న దాని లాగానే వున్నట్లుంది.. బహుశా పాతికేళ్లుంటాయా?

"యింతకూ అమ్మాయి ఏంసమస్యలో వుందో....."

' హలో....హలో....కుఛ్‌తో కహియేనా.... నేను నిజంగా చాలా పెద్ద సమస్యలో వున్నాను.. మీరు...'

ఆలోచన్లోంచి తెరుకుంది జయ,

"హాహా . ఎక్కడ్నుంచి మాట్లాడ్తున్నావ్? నీ పేరేమిటి? మీరెక్కడుంటారు? ఏం చది వావ్? పెళ్ళయిందా? వుద్యోగం అదీ...గబ గబా ప్రశ్నల వర్షం కురిపించింది.

మధ్యలోనే ఆపిందామ్మాయి.

"నేనెవర్ని అంటారా? మీ చెల్లెల్ని అను కోండి... ఎక్కడ్నుంచి మాట్లాడ్తున్నప్పటికీ నేను చాలా యిబ్బంది లో వున్నాను. యిలా కాలయాపనచేస్తే మీరు నాకిక సాయం చేయ

రని అర్థం చేసుకుంటాను."

ఒక్క క్షణం ఆగి మళ్ళీ ప్రారంభించింది.

"మేము ఉల్లానగర్‌లో వుంటున్నాం..నాకు పెళ్ళి అయింది.. మా ఆయన బిజినెస్ చేస్తున్నారు...నేను బి.కాం. పాసయ్యాను. నేను ద్యోగం చేయటం ఆయనకిష్టంలేదు. అబ్సునీయేతోనహీ...."

జయ ఊపిరి బిగపట్టింది.

'చూస్తుంటే యీ అమ్మాయినిజంగానే సమస్యలో యిరుక్కున్నట్టుంది.

ఎవరైనా ఆ అమ్మాయిని బంధించారా? లేక....'

హల్లో...హల్లో...వింటున్నారా...ఆంటీ?"

"హా హా..బోలో బోలో.." జయలో ఉత్కంఠత పెరిగింది.

'మా ఆయన మా అత్తగారికి ఒక్కడే కొడుకు. ఆరుగురు ఆడపడుచుల మధ్య వాళ్ళు భోపాల్ దగ్గరున్న చిన్న గ్రామంలో వుంటారు. ముగ్గురికి పెళ్ళయింది. మరో ముగ్గురు యిద్దరక్కలు.. ఒక చెల్లెలు వున్నారు. పెళ్ళికి.. మా అత్తగారికి నేనంటే చాలా ద్వేషం..ప్రతిదానికి వంక పెద్తుంటుంది...

"సరిసరి" అత్తగారి ఆరళ్ళన్న మాట...విట్టూర్చింది జయ "మామూలు కథే!"

ఆమె మాటలు పట్టించుకోకుండా చెప్ప...కుపోసాగింది అవతలి గొంతు.

"మా అత్తగారు ఆర్నెల్లకో మారు మా దగ్గరికి వచ్చి తిష్ట వేస్తుంది. ఐదు ఆర్నెల్లపాటు, ఆడబదుచులతో సహా..కొడుకుని,, అంటే మా ఆయన్ని వదలకుండీ తిప్పకుంటుంది. ఆయనకేమో తల్లి అంటే భయం.. ఆరుగురి ఆడపిల్లల మధ్య నేనొక్కడ్ని కదా! నేనంటే ప్రాణం ఆవిడకి... యిక్కడున్నాళ్ళు ఆవిడ చెప్పినట్లే వినరాదా! అంటాడు. మళ్ళీ నేనంటే మా ఆయనకి చాలా ప్రేమ వుంది.. నన్ను బాగానే చూసుకుంటాడు"

మరింకేమిటీ సమస్య? మీ అత్తగారి మాటలు పట్టించుకోమాకూ" మధ్యలో మళ్ళీ అడ్డుకుంది జయ.

"సునీయేతో సహీ! దట్స్ వాట్‌ది రియల్ ప్రోబ్లమ్.. మా ఆయనకీ మా పెరెంట్స్ అంటే యిష్టం లేదు.. వాళ్ళ పద్దతులు నచ్చవీయనకి.. మా అమ్మకాస్త అవుట్ గోయింగ్



టైప్...క్లబ్బులంటూ వెళ్తుంటుంది.కాస్త మోడరన్‌గా వుంటుంది. మా అత్తగారీ విషయంలో వెక్కిరింపుగా ఎలా అంటే అలా తనూ తాళం వేస్తుంటాడు. తమది పై చేయిగా వుండాలని ఎపుడూ ఏదో వంకన దబ్బుతీసుకురా మీవాళ్ళ వడిగి అంటుంటుందామె వచ్చినపుడల్లా...యీయన వెనకాలే నన్ను సతాయించటం.. యిలా ఎన్నెన్నో కోరికలు వారు కోరటం మా వాళ్లు వాటిని తీరుస్తూ వుండటం... జీ......మా డాడీ కూడా బిజినెస్ చేస్తుంటారు.. మా అత్తగారు వాళ్ళు కూడా వున్నవాళ్లే.. అయినప్పటికీ ఆవిడకి ఆశ ఎక్కువ.."

"మరింకేం?" ఆ అమ్మాయి అసలు సమస్యేమిటో జయకి అర్థంకావటం లేదు. వాళ్ళు అడుగుతున్నారు. వీళ్ళిస్తున్నారు!

"మా అత్తగారు వచ్చిందీ అంటే, వెళ్తు వెళ్తు నన్ను తనతో పాటు తీసికెళ్తుంటుంది వాళ్ళ వూరు...అక్కడికి వెళ్ళినప్పట్నించీ ఒకటే సనపెద్తుంది. చేసిన ప్రతి పనికీ వంకలే.. యింటిలో చాకిరీ నా నెత్తిన వేస్తుంది, ఆవిడా, ఆడపడుచులూ నన్ను ఎప్పుడూ వెక్కిరిస్తారే గానీ ఒక్క మంచి మాట అనరు. ప్రతి దానికీ మీ అమ్మవాళ్ల పెంపకం యిలా వుంది అంటూ మా అమ్మని తిద్తుంటుంది. ఒకసారి అక్కడున్నపుడు నేను గర్భవతినని తెలిశాక ఒక్కసారి కూడా డాక్టర్ వద్దకి తీసికెళ్ళి చూపించలేదు. మొదటి నాలుగు నెలలు వాంతులు, నీరసంతో నేను అవస్థపదుతుంటే కూడా పట్టించుకోక యింటెదు చాకిరీ నా చేతనే చేయించేది. అతి కష్టం మీద ఆవిడ్ని బతిమాలి వొప్పించి ఆరవ నెల్లో మా ఆయన దగ్గరికి వచ్చాను. ఆ తర్వాత మా పుట్టింటికి వెళ్లాను కానీ ప్రిమెచ్యూర్ డెలివరీ అయి అమ్మాయి పుట్టి పోయింది. తర్వాత నా ఆరోగ్యం బాగా దెబ్బతింది. అపుడే కనీసం మర్యాదకైనా ఎలా వున్నావని అడగలేదు మా అత్తగారు వాళ్ళు..."

"మరి మీ ఆయన వచ్చాడా పోనీ.....!"

"రాలేదు. ఆయన కూడా ..హాస్పటల్లో వుండగా వచ్చాడొకటి రెంటు సార్లు. కానీ యింటికి వచ్చేశాక మాత్రం రాలేదు. ఫోన్ చేసేవాడు అపుడపుడు."

యింతకీ యిపుడేమిటి వచ్చిన కష్టం?'

"జీ,,? మా ఆయన నన్ను పుట్టింటికి వెళ్ళిపొమ్మంటున్నాడు."

"ఎందుకని?" ఆశ్చర్యంగా అడిగింది.

"నీవంటే ఆపేక్షగానే వుంటాడన్నావ్‌గా"?

"అదే మా అత్తగారు పంపించమందిట! నే వెళ్లాక వుత్తరం ద్వారానో, ఫోను ద్వారానో మానాన్న ఆవిడితో మాట్లాడి, మళ్లీ వాళ్ళ హిర ణ్యాక్షవరాలు తీర్చేక తనే వచ్చి యింటికి తెచ్చుకుంటానంటున్నాడు. ప్రస్తుతం మా అమ్మానాన్నా వూళ్ళో లేరు. మా తాత గార్కి వళ్ళు బాలేదని తెల్సి మా వూరెళ్లారు. యింకో వారం దాకా రారు" ఆలోపల నేను తెల్సుకోవాలి వెళ్లాలా—వద్దా— అనేది. .ప్లస్ మా అత్తగారి ఐడియా ఏమిటీ యిలా అర్థాంతరంగా నన్ను వెళ్లమనటంలోఅనేది.."

"ముందిది చెప్ప... మీ ఆయనకి నీ మీద నిజంగా ఆపేక్ష వున్నదనే అంటావా? అతనికి వేరే ఆడ స్నేహితులు లేరని నీకు బాగాతెలుసా?"

"జీ! మా ఆయనకి నేనంటే ప్రాణం.. ఎప్పు...డు ఏదో ఒకటి నా కోసం కొనితెస్తూ వుంటాడు. రెండ్రోజుల క్రితమే మేమిక్కడికి దగ్గర్లోవున్న హిల్‌స్టేషన్‌కి వెళ్ళొచ్చాం కూడా.. ఎటొచ్చీ మా అత్తగారంటే భయం. ఆవిడ మాట కాదనలేదు"

మరింకేంమాట్లాడాలో తోచలేదు జయకి.

"పోనీ..ఒక్కసారి మీ ఆయన చెప్పినట్లే వెళ్ళు మీ పుట్టింటికి ...మళ్ళీ తీసికెళ్తాడని అంటున్నావ్‌గా..భయ మెం....."

"హాయ్‌రామ్! మా అత్తగారు వద్దంటే..?



(తరువాయి 53వ పేజీ)

(35వ పేజీ తరువాయి)

యిదివరకిలాగే ఐదు వెల్లుంచారు అక్కడే!"

అంతా అయోమయంగా వుంది జయకు 'బి.కాం. చదివిన పిల్ల! రెండు వేపులా బాగానే వున్న వాళ్ళట మరి ఆ అత్తగారికిదేం బుద్ధీ! ఖర్మ! ఎన్ని యుగాలు గడిచినా యీ అత్తల బుద్ధులు మారవుగదా! దేనికో దానికి కోడళ్లని ఏడ్పించందే నిద్ర పట్టదు వాళ్ళకి. తనకి తెలీని బాధ కాదుగ్గా! తనూ పెద్ద కోడలిగా అందరి చేతా మొట్టికాయలు తిన్నదేగా! అత్తగారితో పాటు అపుడపుడు మామగారు, అడపడుచులూ, మరుదులూ ఎవరూ తమ అవకాశాలు పోగొట్టుకోలేదు!యిపుడి పుడేగా భర్త ఉద్యోగ రీత్యా దూర ప్రాంతం రావటంతో ఆనరకం నుంచి బైటపడిందీ! తన భర్తా అంతే అత్తగారన్నా- ఆమె నోరన్నా అమిత భయం...

"హలో...హలో....ప్లీజ్ ...ఆంటీ....కుఛ్‌తో బోలీయే... మై క్యాకరూ?"

తన ఆలోచనా ప్రవాహానికి ఆనకట్ట వేసి బైటపడింది జయ వులిక్కిపడి.

"హా హా"...బైతా తీ హుం....''యింతలో

ఇది నిజం
మానవుని నోరు రోజూ 24 - 36
జౌన్సుల లాలాజాలాన్ని ఉత్పత్తి చేయును.
-శ్రీనుబాబు, నగరం

బైట కాలింగ్ బెల్ మోగింది.

"హలో! కాలింగ్ బెల్ మోగింది మా ఆయన వచ్చినట్లున్నారు. .. రేపు పొద్దున మళ్లీ ఈ టైంకి చెయ్యమ్మా... యీ లోపల ఆలోచిద్దాం దాని గురించి...నువ్వేం అఘాయిత్యం చెయ్యకు తొందరపడి..వో....కే?"

అట్నుంచి 'వోకే' అన్న జవాబు వింటూనే రిసీవర్ క్రెడిల్ మీద పెట్టి తలుపు తీయటానికి పరిగెత్తింది.

ఆ మర్నాడు-

ఆమర్నాడు.....ఆ మర్నాడు-అలా రోజూ పది గంటలు దాటిందగ్గర్నించీ జయ ఫోను మోగుతుందేమో అని ఎదురు చుస్తూనే వున్నది. కానీ ఆ అమ్మాయి మళ్ళీ ఫోన్ చేయలేదు. తనని తానే తిట్టుకుంది జయ....

పాపం,ఆ అమ్మాయి అంతదీనంగా తనకథ చెప్తే తను కనీసంఆఅమ్మాయి పేరూ, ఫోను నంబరు కూడా అడిగి తీసుకో లేదు! యిపుడెలా? ఆమ్మాయికేమైనా అయితే..?

అమ్మాయి ఒక ముప్పయి ఆరేళ్ళ పెళ్లికాని ఒక అనాకారి ప్రౌఢ అని కానీ, ఎంతడబ్బు 'ఎర'గా చూపించినప్పటికీ ఏ'పురుషోత్తముడూ' ఆమెని పెళ్ళి చేసుకోడానికి రాలేదు కానీ...

వయసులో వున్న కోరికలు తీరే అవకాశం మరిక లేదన్న ఆవేదనలో హిస్టీరికల్ గా అలా అపుడపుడూ చేతి కొచ్చిన నంబరు తిప్పతూ దొరికిన వ్యక్తితో తనలో పెళ్ళి - సంసారం మీద వున్న 'తృష్ణ'ని అలా తీర్చు కుంటుందని కానీ, అన్నిటికీ మించి ఆమె పదహారణాల ......(సారీ....నూరు పైసల..) ఆంధ్రుల ఆడపడుచేననీ కూడా జయకి తెలియదు....తెలిసే అవకాశమూ లేదు...

ఎందుకంటే తన పేరూ, ఫోను నంబరూ అడక్కుండా మాటల్లో ముంచి చాలా జాగ్రత్తగా వుంటుందామె ఎప్పడూ! ○


తమ వినియోగదారులకు అనునిత్యం సేవలందించే

**రూపాకేశవర్ధిని**

36 రకముల అపురూప వనమూలికలు మరియు దంతసారంతో పురాతన సాంప్రదాయ పద్ధతులలో తయారుచేయబడడంవల్ల 'రూపాకేశవర్ధిని' 15 నుంచి 30 రోజులలో చుండ్రును పూర్తిగా నివారిస్తుంది. పేలను, ఈళ్లను అరికడుతుంది. పేను కొరుకుడు మచ్చలను నెలనుంచి మూడు నెలలలో మటుమాయం చేస్తుంది. కళ్ల మంటలను పోగొట్టి సుఖనిద్రను ప్రసాదిస్తుంది. వేడివల్ల జనించిన దృష్టిలోపాలను సరిచేస్తుంది. అకాలంలో నెరసిన జుట్టును నల్లబరుస్తుంది.జుట్టు రాలుట, నెరయుట అరికడుతుంది. బట్టతలను సమర్థవంతంగా అరికట్టి కొత్త మొలకలను మొలకిస్తుంది.




రూపాకేశవర్ధినివారి వినూత్న పోటీ

అఖిల భారత బట్టతలల పోటీ అతి త్వరలో ప్రథమ బహుమతి 1 వెండి కిరీటం.5 ద్వితీయ బహుమతులు వెండి కప్పులు. ఇవి కాక 100 మందిని ఎన్నుకుని వారికి 'రూపాకేశవర్ధిని' ఉచితంగా ఇచ్చి వారిద్వారా ఫలితాల ప్రత్యేక ప్రదర్శన.

రూపాకేశవర్ధినివల్ల ఫలితాలు పొందనివారు ఎవరైనా వుంటే వారందరికీ తగు రుజువులు చూపి అదే రోజు ప్రత్యేక మూలికాసారం ఉచితంగా అందించబడును.

ఇది 'రూపాకేశవర్ధిని' వారి వినూత్న విలక్షణ కానుక.

తయారుచేయువారు: రూపాకేశవర్ధిని, 8-144, ఇంద్రపాలెం, కాకినాడ - 533 006, ఫోన్: (0884) 71382, 73144

పంపిణీదారులు: పార్వతీ ఎంటర్‌ప్రైజెస్, అజీంసందు, పెద్దమసీదు వీధి, కాకినాడ - 533 001. ఫోన్: 73399

స్త్రీలకు శిరోజాలంకరణ పోటీ - వెండి కిరీటం, వెండి కప్పుల బహూకరణ